
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల
5★★★ జిల్లా వార్తలు
సోమవారం 4 నవంబరు 2024

వామ్మో.. వానర సైన్యం

- గ్రామాల్లో కోతుల స్వైర విహారం
- ఇళ్లు, పంటలపై దాడులు

8



ఇంటి పైకప్పు తీసేసిన కోతులు

రాజన్న క్షేత్రంలో కార్తీక సందడి

- తరలివచ్చిన భక్తులు
- స్వామివారికి కోడె మొక్కు చెల్లింపు
- జనసంద్రమైన వేములవాడ

7



కోడె మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

ఇల్లంతకుంట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని బీజేపీ దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో పోసి నెలరోజులు గడిచిపోతున్నా తూకం వేయడం లేదని తెలిపారు. నాయకులు ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారే తప్ప ధాన్యాన్ని సేకరించడం లేదని పేర్కొన్నారు. విధిలేని పరిస్థితులలో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యాన్ని అమ్ముకుంటూ నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

న్యూస్ బాక్స్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఐదుగురు లబ్ధిదారులకు రూ.71,500 మంజూరయ్యాయని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు సందీప్, వెంకటనర్సింహారెడ్డి, రాజం, పర్శరాములు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

సిరిసిల్ల టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కొనరావుపేట మండలం మర్తన్నపేటలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. ఆదివారం మర్తనపేటలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ, విజయ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు డాక్టర్ ఆంజనేయులు, డాక్టరు స్వామి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు ఎల్దండి సాయి కృష్ణ, వేణుగోపాల్, వెంగళ శ్రావన్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేపట్టాలి

చందుర్తి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కోతలు ప్రారంభమై నెల గడుస్తోందని, వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని మాజీ ఎంపీపీ, మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసిపోతుందని, రైతులు తక్కువ ధరకే దళారులకు అమ్ముతున్నారని అన్నారు.



సమీపిస్తున్న గడువు..

- నత్తనడకగా పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు
- 6తో ముగియనున్న గడువు
- డిసెంబరు 30న తుది ఓటరు జాబితా

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు రెండు రోజులే గుడువు మిగిలి ఉంది. ఓటరు నమోదుకు ఉపాధ్యాయులు ముందు వరుసలో ఉన్నా, గ్రాడ్యుయేట్లు మాత్రం ఆసక్తి కనబర్చడం లేదు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఈ పదవీకాలం పూర్తయ్యేలోగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీల కోసం ఎన్నికల ప్రక్రియను ప్రారంభించింది. ఇందుకోసం 2021లోపు గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకున్న వారికి ఓటరు నమోదుకు అవకాశం కల్పిస్తూ షెడ్యూల్ జారీ చేసింది. నవంబరు 6లోగా నమోదు గడువు ముగుస్తుంది. డిసెంబరు 30న ఓటరు తుది జాబితా విడుదల చేయనుంది. ఈ నెల 20న ఓటరు ముసాయిదా జాబితా విడుదల కానుంది. దీనిపై డిసెంబరు 9 వరకు అభ్యంతరాలను స్వీకరించి 25 వరకు పరిష్కరించనున్నారు. ఓటరు జాబితా ప్రక్రియకు కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నప్పటికీ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ, రెండు నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేట్లు ఆసక్తి చూపడం లేదు. గతంలో కంటే ఉపాధ్యాయ ఓట్లు మాత్రం పెరిగే అవకాశం కనిపిస్తుంది. 2019 మార్చి నెలలో కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి జీవన్‌రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా విజయం సాధించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూర రఘోత్తం రెడ్డి గెలుపొందారు. వీరి పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో ఆశావహులు ముందుకు వచ్చారు. ప్రధానంగా గ్రాడ్యుయేట్ అభ్యర్థులు నియోజకవర్గాల వారీగా పర్యటించడమే కాకుండా గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటు హక్కు నమోదుపై గ్రాడ్యుయేట్లు మాత్రం జిల్లాలో నిరాసక్తి కనబరుస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశంతోపాటు రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినా స్పందన మాత్రం కనపించడం లేదు. జిల్లాలో సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఓటరు ఎస్‌రోల్ ప్రక్రియ కూడా జరుగుతోంది. గత నెల 29న సిరిసిల్ల, వేములవాడ రెండు నియోజకవర్గాలకు సంబంధించి డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేశారు. జిల్లాలో రెండు సెగ్మెంట్లలో 4 లక్షల 75 వేల 64 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 2,28,745 మంది మహిళలు 2,46,114 మంది ఉన్నారు. వేములవాడ సెగ్మెంట్‌లో 2,27,575 మంది ఓటర్లు, సిరిసిల్ల సెగ్మెంట్‌లో 2,47,489 మంది ఉన్నారు. ఈ ఓటర్లలో జిల్లాలో దాదాపు లక్షకు పైగా గ్రాడ్యుయేట్లు ఉన్నారు. నమోదు మాత్రం నామ మాత్రంగానే ఉండడంతో పోటీ ఆసక్తికరంగానే ఉంటుందని భావిస్తున్నారు. ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న వారు సైతం ఓటరు నమోదుకు ముందుకు రావడం లేదు.

2019 ఎన్నికల్లో 11,367 మంది ఓటర్లు

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ రెండు సెగ్మెంట్లలో 2019 మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామ మాత్రం గానే గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు

మిగతా 7లో

సాహిత్యం ఎంతో స్ఫూర్తిదాయకం



మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : సాహిత్యం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ బీఈడీ కళాశాలలో ముక్తేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ సత్కారాల కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. మరో వృత్తిలో కొనసాగుతూ సాహితీరంగంలో తమదైన ముద్రను వేస్తున్న చాలా మంది సాహితీవేత్తలు నవతరానికి ఆదర్శవంతమన్నారు. అనంతరం జవహర్‌లాల్ సంస్థల అధినేత, ముక్తేశ్వరి ఫౌండేషన్ చైర్మన్ నరహరి శర్మతోపాటు పలువురు సాహితీ వేత్తలను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. అనంతరం సాహితీవేత్త న్యాయమూర్తి మంగారి రాజేందర్(జింబో) మాట్లాడుతూ తాను కథలు రాయడానికి వేములవాడనే తన స్ఫూర్తి అన్నారు. సాహితీవేత్త ఏనుగు నరసింహారెడ్డి, బహుబాషావేత్త నలిమెల భాస్కర్, కృష్ణా రావు, సుబ్బారావు, ముని సురేష్ పిళ్లే, డాక్టర్ అమరవాది నీరజ, ఆడెపు లక్ష్మీపతి, రాజారాంమోహన్, నిట్టల గోపాలకృష్ణ, ఎస్ సంపత్, నరహరి రమణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తిపాక మోహన్‌కు బాలసాహిత్య పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న పత్తిపాక మోహన్

సిరిసిల్ల రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మానేరు రచయితల సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ పత్తిపాక మోహన్ మాచిరాజు బాల సాహిత్య పీఠం బాలసాహిత్య పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. బాలసాహితీరంగంలో విశేష సేవ, రచనలు చేసిన వారికి ఈ పురష్కారం అందిస్తారు. 2024 సంవత్సరానికి డాక్టర్ పత్తిపాక మోహన్, చొక్కాపు వెంకటరమణను ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం కేంద్ర సాహిత్య అకాడమీ కన్వీనర్, రచయిత్రి డాక్టర్ మృణాళిని ముఖ్య అతిథిగా హాజరై ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలోసాహిత్య అకాడమి అవార్డు గ్రహీత కన్నెగంటి అనసూయ, ఆకాశవాణి విశ్రాంత సంచాలకుడు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్, మాచిరాజు సాహిత్య పీఠం వ్యవస్థాపకుడు మాచిరాజు కామేశ్వర్‌రావు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న డాక్టర్ పత్తిపాక మోహన్‌కు మారసం ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు.

ఒక్కపూట పాఠశాల నిర్వహణ సరికాదు

వేములవాడ రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కులగణన కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను మాత్రమే ఉపయోగించడం, అందుకోసం ప్రాథమిక పాఠశాలలను మధ్యాహ్నం ఒంటి గంటవరకు మాత్రమే నడపాలనుకోవడం సరికాదని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిప్ప యాదగిరి, పులి రాజా గౌడ్ అన్నారు. వేములవాడలో ఆయన ఆదివారం మాట్లాడుతూ కులగణన కోసం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను మాత్రమే ఉపయోగించకుండా ఎక్సెస్ ఉన్న ఉపాధ్యాయులను, మిగతా శాఖల సిబ్బందిని ఉపయోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు సీనియారిటీ ప్రకారం కేటాయించలేదన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు వర్ధన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మాడిశెట్టి మహేష్, వేములవాడ అర్బన్, రూరల్ మండలాల అధ్యక్షులు ఎల్.కిరణ్, గడప మధుకర్, చందుర్తి మండల అధ్యక్షుడు గడప మధుకర్, పుప్పాల శ్రీనివాస్ చారి, ఎస్ రాం ప్రభు పాల్గొన్నారు.

శతాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, నవంబరు 3 : సేవాదళ్ శతాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి గుర్రం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం కాంగ్రెస్ కార్యాలయంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మోర రాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి గుర్రం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో సేవాదళ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవాదళ్ ఉత్సవాలలో జిల్లా నుంచి సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలన్నారు. సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు సామల గణేష్, ప్రధాన కార్యదర్శి అంకారపు మహేష్, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి రాజేశంగౌడ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు రమేష్, వీర్నపల్లి మండల అధ్యక్షుడు లక్కం బాబు, నాయకులు ముక్క వాసు, బొద్దుల శ్రీనివాస్, కొండ సాయి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో జాప్యంపై

అన్నదాతల రాస్తారోకో

- అధికారుల తీరుపై ఆగ్రహం
- వెంటనే కొనాలని డిమాండ్



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఎల్లారెడ్డిపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ అన్నదాతలు రాస్తారోకో చేపట్టారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో కామారెడ్డి- సిరిసిల్ల ప్రధాన రహదారిపై ధాన్యాన్ని పోసి బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. ధాన్యం శుద్ధి చేశామని, తేమ శాతం వచ్చిందని, అయినా కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ఇక్కడ నుంచి కదలబోమన్నారు. రైతులకు బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం ఎస్సై రమాకాంత్ ఫోన్‌లో తహసీల్దార్ రామచంద్రంకు సమస్యను వివరించారు. గంటలోపు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు. సమాచారం తెలుసుకున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ కొనుగోలు కేంద్రానికి చేరుకున్నారు. కొనుగోలులో ఎందుకు జాప్యం జరుగుతోందని సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నించారు. వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కనగర్తిలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్



పరిశీలిస్తున్న ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి

వేములవాడ రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి, చెక్కపల్లి, నమిలిగుండుపల్లి, గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు అండగా ఉంటాయన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లి మండలం మద్దిమల్ల, బంజేరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతియాదవ్, ప్యాక్స్ సీఈఓ శశిగౌడ్, డైరెక్టర్లు శ్రీనివాస్, దేవయ్య, నరహరి, శ్రీహరి, చంద్రమౌళి, బీజేపీ నాయకులు బట్టు పీర్యా పాల్గొన్నారు.

కోనరావుపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య అన్నారు. కనగర్తి, మామిడిపెల్లి గ్రామాల్లో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి బాపురెడ్డి, ప్రజాప్రతినిధులు మిరియాల ప్రభాకర్, కిషన్ రెడ్డి, బాపురెడ్డి, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

యజమానులపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వేములవాడ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : వేతన ఒప్పందం అమలు చేయని యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. ఈ మేరకు వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆదివారం వినతి పత్రం అందజేశారు. మరమగ్గాల కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను విన్నవించారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలన్నారు. ఈ పథకానికి సంబంధించిన షెడ్లను గోదాములుగా ఇతర పరిశ్రమలుగా వాడకుండా చూడాలని కోరారు. నాలుగు సంవత్సరాల క్రితం కుదిరిన వేతన ఒప్పందాన్ని అమలు చేయని యజమానులపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో జాప్యం తగదని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. కేంద్రంలో తూకం ఎందుకు వేయడం లేదని సంబంధిత శాఖ అధికారులు, నిర్వాహకులను ప్రశ్నించారు. రైతులు రోడ్డెక్కేంత వరకు చూస్తు ఊరుకుంటే ఎలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్యం వెనువెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో 222 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మరిన్ని కేంద్రాలను ప్రారంభించి సకాలంలో ధాన్యం సేకరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మీ, పౌర సరఫరా శాఖ మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసీల్దార్ రామచంద్రం పాల్గొన్నారు.

గంభీరావుపేట: జిల్లా వ్యాప్తంగా ధాన్యం సేకరణకు 222 కేంద్రాలు ప్రారంభించామని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. గంభీరావుపేట మండలం గోరంటాల, జగదాంబ తండా, రాజేశ్వర్‌నగర్‌కాలనీ, దమ్మన్నపేట, గజసింగవరం గ్రామాల్లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం రాకను గమనిస్తూ మరిన్ని కేంద్రాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తేమ శాతం సరిగా ఉన్న ధాన్యం సేకరణను మొదలు పెట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలు రూ.2320, సాధారణ రకానికి కింటాల్ రూ.2300 ఉందని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే దాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ వసంతలక్ష్మి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసీల్దార్ భూపతి తదితరులు ఉన్నారు.



కాంటాను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా



విక్రయానికి తరలించేందుకు సిద్ధం చేస్తున్న జామ పంట

తక్కువ పెట్టుబడితో పండ్ల తోటలను సాగు చేసి లాభాలు గడిస్తున్నాడు తిరుపతిరెడ్డి అనే రైతు. అందరు రైతుల్లా కాకుండా కాస్త ప్రత్యేకంగా ఆలోచించి పండ్ల తోటల సాగు వైపు మొగ్గు చూపాడు. సీజనల్ పండ్లు దొరకడంతో పాటు తాజాగా ఉండడంతో అమ్మకాలు కూడా బాగానే ఉంటున్నాయి. పండ్ల తోట కూడా రహదారికి పక్కనే ఉండడంతో వచ్చీపోయే వారు కొనుగోలు చేస్తుంటారు. చుట్టు పక్కల గ్రామాలే కాకుండా జిల్లా కేంద్రానికి కూడా పండ్ల వ్యాపారులు హోల్‌సేల్‌గా కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు.

పండ్ల తోటలతో అధిక లాభాలు

- ఏటా రూ. 8 లక్షల మేర ఆర్జన
- తోట వద్దే అమ్మకాలు



జామ పంటను తెంపుతున్న రైతు తిరుపతిరెడ్డి

గొల్లపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామానికి చెందిన గుండేటి తిరుపతి రెడ్డి అనే రైతు పండ్ల తోటల సాగుతో లాభాలు గడిస్తున్నాడు. ఏడాది పొడవునా సీజనల్ పండ్లతో పాటు కూరగాయలు కూడా సాగు చేస్తూ ఏటా రూ. 8 లక్షల మేర ఆదాయాన్ని పొందుతున్నాడు. మార్కెట్లో ధర కంటే తక్కువకు అందించడంతో పాటు పండ్లు కూడా తాజాగా ఉండడంతో విని యోగదారులు ఇష్టపడి కొంటుంటారు.

- ఏటా రూ. 8 లక్షల ఆదాయం

మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామ రెవెన్యూ పరిధిలోని జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారికిరువైపులా తిరుపతి రెడ్డికి చెందిన ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో ఏడాది పొడవునా జామ, బొప్పాయి, కర్బూజ, మామిడి వంటి పండ్ల తోటలను సాగు చేస్తున్నాడు. పండ్ల తోట రోడ్డు పక్కనే ఉండడంతో రోడ్డున వచ్చీ పోయే వారు ఆగి మరీ ఇష్టమైన పండ్లను కొనుగోలు చేస్తుంటారు. పండ్ల తోటల పెంపకం కోసం రూ. 2 నుంచి 3 లక్షల వరకు పెట్టుబడి పెడుతున్నాడు. అన్ని ఖర్చులు పోనూ ఏటా రూ. 8 లక్షల మేర లాభం వస్తుందని తిరుపతి రెడ్డి తెలిపారు. ఎప్పటికప్పుడు సీజనల్ పండ్లు అందుబాటులో ఉంచడంతో డిమాండ్ కూడా బాగానే ఉంటుంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో డిమాండ్‌కు పంట చేతికంది రావడంతో తోటల వద్దనే రిటేల్, హోల్ సెల్‌గా విక్రయిస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పండ్ల వ్యాపారులు, ఇతర చిరు వ్యాపారులు సైతం పెద్ద మొత్తంలో పండ్లు కొనుగోలు చేస్తున్నారు. హోల్‌సేల్‌గా విక్రయాలు చేస్తుండడంతో లాభాలు కూడా ఆశించిన స్థాయిలో ఉంటున్నట్లు రైతు తెలిపాడు.



శ్రీరాముల పల్లెలో బొప్పాయి పంట సాగు

లాభదాయకంగా ఉంది
-తిరుపతి రెడ్డి, రైతు



సాంప్రదాయ పంటల సాగు కంటే పండ్ల తోటల పెంపకం వల్ల అధిక లాభాలు గడించవచ్చు. శ్రమ అధికంగా ఉంటుంది,అందుకు తగ్గట్లు లాభాలు సైతం ఉంటాయి. ఆరేళ్లుగా జామ, బొప్పాయి, మామిడి, కర్బూజ వంటి పండ్ల తోటలను పండిస్తున్నాను. కుటుంబ సభ్యుల సహకారంతోనే సాగు చేస్తున్నాను.

'ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దుకు కుట్ర'

కరీంనగర్ టౌన్, నవంబర్ 3(ఆంధ్రజ్యోతి): ఓసీల్లోని ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ప్రస్తుతం అమలులో ఉన్న 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు ఆరోపించారు. ఆదివారం కరీంనగర్‌లో ఓసీ జేఏసీ రాష్ట్ర, వివిధ జిల్లాల ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లకు భంగం వాటిల్లితే చూస్తూ ఊర్కోబోమన్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలో ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ప్రతిఘటించి ప్రభుత్వాలను స్తంభింపజేస్తామని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో అగ్రవర్ణ పేదలకు న్యాయం చేయాలని దశాబ్దకాలం పోరాడి సాధించుకుంటే విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కల్పిస్తోందని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వే షన్లను రద్దు చేయకుండా అగ్రకులాల పేదలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి
- కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల తనిఖీ



మాట్లాడుతున్న శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 3: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులను, గ్రంథాలయ గదిని పరిశీలించారు. అనంతరం బాక్సింగ్, జూడో, స్విమ్మింగ్ పూల్, సింథటిక్, అథ్లెటిక్ ట్రాక్, విద్యార్థుల హాస్టల్ గదులను పరిశీలించారు. విద్యార్థులు ఆయా క్రీడల్లో తీసుకుంటున్న శిక్షణ గూర్చి కోచ్‌లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలా శిక్షణ పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒలంపిక్ స్థాయికి ఎదిగేలా లక్ష్యం పెట్టుకోవాలన్నారు. పారా ఒలింపిక్స్‌లో దీప్తి కనబరిచిన ప్రతిభను ఆయన విద్యార్థులకు వివరించారు. హకీంపేట స్కూల్ తరహాలో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని వాటిని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. సీఎం కప్ పోటీల్లో అద్భుతమైన ప్రదర్శనను కనబరచాలన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో వి శ్రీనివాస్‌గౌడ్, కోచ్‌లు పవన్, సాయిరాం, శ్యాం, చందు, సంపత్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జాప శ్రావణ్‌రెడ్డి, కిమ్ ఫహద్, గట్టు ప్రశాంత్, ఆకుల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే ధ్యేయం



జ్యోతి ప్రజ్వలన గావిస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనను మరింత పెంపొందించేందుకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కార్తీక, శ్రావణ మాసాలకు ఎంతో విశిష్టత ఉన్నదని, రెండు మాసాలలో దేవాలయాల సందర్శనకు ప్రజలు ఎంతో ప్రాధాన్యం ఇస్తారని అన్నారు. కార్తీక మాసం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు అవసరమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కార్తీక మాసంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఇదే తొలిసారి అని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే బడ్జెట్‌లో 50 కోట్ల రూపాయలను కేటాయించిందని గుర్తు చేశారు. ఇదిలా ఉండగా రాజన్న ఆలయ ఆవరణలో సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్, ఏఈఓలు గజ్వేల్లి రమేష్ బాబు, బి.శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు జి.అశోక్ కుమార్, పీఆర్‌వో శివ సాయి ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్తీక మాసం సందర్భంగా ఆదివారం సాయంత్రం రాజరాజేశ్వర స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనగామ గ్రామంలో జనగామ శ్రీనివాస్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చిన శ్రీనివాస్ చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. అనారోగ్య సమస్యలతో పాటు మద్యానికి బానిసైన శ్రీనివాస్ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారైలు ఉన్నారు. మృతుడి భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆలయంలో చోరీకి యత్నించిన దుండగుడి పట్టివేత

యైటింక్లయిన్‌కాలనీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కాలనీలోని అయ్యప్ప ఆలయంలో చోరీకి యత్నించిన దుండగుడిని ఆలయ అర్చకుడు, ఆలయ కమిటీ అధ్యక్షుడు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఆదివారం ఆలయ ఆవరణలోని టేబుల్ మీద డబ్బుల బ్యాగ్‌ను ఉంచి అర్చకుడు దేవ్‌ప్రకాష్ పాండే పూజలు చేస్తుండగా ఆలయంలోకి అలుగువెల్లి రమేష్‌రెడ్డి అనే వ్యక్తి చొరబడ్డాడు. అనుమానించిన అర్చకుడు ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డికి సమాచారం అందించాడు. చాలా సేపు ఆలయ ఆవరణలో సంచరించిన రమేష్‌రెడ్డి నగదు బ్యాగ్‌ను ఎత్తుకెళ్లగా, దేవ్ ప్రకాష్, చంద్రశేఖర్‌రెడ్డి వెంబడించి పట్టుకున్నారు. ఈక్రమంలో దుండగుడు చంద్రశేఖర్‌రెడ్డి బొటన వేలిని కొరికాడు. రమేష్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

అంధకారంలో రైల్వేస్టేషన్

- ఆధునికీకరణ పనులతో విద్యుత్ సరఫరాలో అంతరాయం

కరీంనగర్ రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రైల్వేస్టేషన్‌లో ఆధునికీకరణ పనుల్లో తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగి అంధకారం నెలకొంటోంది. ఆదివారం రాత్రి 7గంటల ప్రాంతంలో కరీంనగర్ నుంచి తిరుపతికి వెళ్ళాల్సిన ప్రయాణికులు రైల్వే స్టేషన్‌లో కరెంటు లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్లాట్ ఫారంపై ఒక్కటే ఫ్లడ్ లైట్ ఉండటంతో రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు ఇక్కట్లు పడ్డారు. రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు జరుగుతుండడంతో విద్యుత్‌కు అంతరాయం కలుగుతోందని అధికారులు తెలిపారు. వెంటనే ప్రయాణికుల సౌకర్యార్థం కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో కరెంటు సరఫరా నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



చీకట్లో రైలు, ప్రయాణికులు

మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

మెట్‌పల్లి టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పర్మనెంట్ చేయాలని ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు కే.రవిచందర్, వనంపల్లి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. అదివారం పట్టణంలోని మహాజన్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర స్టాప్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాలుగవ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతరం 26 వేలు ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పదవీ విరమణ పొందిన గంగ మ్మను రాష్ట్ర నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మధురమ్మ, నాయకులు హుస్సెన్, ఉస్మాన్, లక్ష్మణ్, నవీన్, మహేష్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూర్తి కాని డబుల్ బెడ్‌రూం ఇళ్లు

- ఏడేళ్లుగా పట్టించుకోని అధికారులు
- పశువులకు నిలయంగా మారిన వైనం
- ఆందోళనలో లబ్ధిదారులు



సైదాపూర్ మండలం ఎలబోతారంలో పశువులకు నిలయంగా మారిన ఇళ్లు

సైదాపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలానికి మంజూరైన 40 డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తి చేయక పోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. అప్పటి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తన దత్తత గ్రామమైన ఎలబోతారం గ్రామానికి 40 ఇళ్లను కేటాయించారు. ఊరు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇళ్లు కట్టేందుకుఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ 2017 అక్టోబరు 23న శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. ఇందులో ఏడు ఇళ్ల పనులు స్లాబ్ వరకు పూర్తయ్యాయి. మరో ఎనిమిది ఇళ్ల పనులు పిల్లర్స్ వరకు పూర్తయ్యాయి. నాలుగు ఇళ్లు బేస్ మెంట్ వరకే చేశారు. మిగతా 21 ఇళ్ల పనులు ప్రారంభించలేదు. కాంట్రాక్టర్ ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే వదిలి వేయడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. అనంతరం అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం ఈ విషయాన్ని పట్టించుకోక పోవడంతో పనులు ముందుకు సాగలేదు. అప్పటి ప్రభుత్వం పట్టించుకో లేదని, కాంగ్రెస్ సర్కారు అయినా పనులు పూర్తి చేసి అందజే యాలని గ్రా మస్థులు కోరుతున్నారు. కాగా తనకు ఉండ డానికి నివాసం లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన కర్ణకంటి రాజయ్య అనే వ్యక్తి తన కుటుంబంతో స్లాబ్ వేసిన ఇంటోనే చట్టూ పరుదలు కట్టుకొని నివాసం ఉం టున్నాడు. తమది నిరుపేద కుటుంబమని, కూలీ పని చేసుకొని జీవిస్తున్నామని వాపోతున్నాడు. ప్రభుత్వం స్పందించి ఇళ్లు పూర్తి చేసి అందించాలని కోరాడు.

పనులు పూర్తి చేయాలి..

గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు పూర్తి చేయాలి. ఏడేళ్ల క్రితం పనులు ప్రారంభించారు. ఇప్పటికీ పూర్తి కాని పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎలబోతారం గ్రామంలో పర్యటించి పనులు నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు పూర్తి చేయాలి. లబ్ధిదారులకు త్వరగా అందజేసేందుకు చర్యలు తీసుకోవాలి.

- మ్యాకల శిరీష, మాజీ సర్పంచ్, ఎలబోతారం



ఎలబోతారంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లు

క్రైం కార్నర్

వాహనాల తనిఖీల్లో గంజాయి పట్టివేత



మాట్లాడుతున్న టౌన్ సీఐ వేణుగోపాల్

జగిత్యాల క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): వంద గ్రాముల గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను జగిత్యాల టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వంద గ్రాముల గంజాయిని సీజ్ చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు టౌన్ సీఐ వేణుగోపాల్ ఆదివారం వివరాలు వెల్లడించారు. జగిత్యాల రూరల్ మండలం బాలెపెల్లికి చెందిన జక్కుల మధు, పెగడపెల్లి మండలం వెంగళాయి పేటకు చెందిన రాచర్ల వంశీ, పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడూరు నలిమెల వినోద్ అనే ముగ్గురు వ్యక్తులు ఇతర ప్రాంతం నుంచి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి జగిత్యాలలో విక్రయించేందుకు స్కూటీపై బైపాస్ రోడ్ మీదుగా జగిత్యాలకు వస్తున్నారు. రాజీవ్ బైపాస్ చౌరస్తాలో టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేశారు. దీంతో గంజాయి పట్టుబడింది. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో వంశీపై గతంలో రెండు, వినోద్‌పై ఏడు గంజాయి కేసులు నమోదైనట్లు సీఐ వివరించారు. టౌన్ ఎస్సై మన్మధ రావు తదితరులు ఉన్నారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం



గణేశ్(ఫైల్)

కరీంనగర్ క్రైం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణనగర్‌కు చెందిన బొమ్మెన సాయి గణేశ్(17) అనే ఇంటర్ విద్యార్థి శనివారం నుంచి కనపడకుండా పోయాడని అతని తండ్రి తిరుపతి ఫిర్యాదు చేశాడని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం కళాశాలకు వెళ్తున్నట్లు ఇంటి వద్ద చెప్పి బయటకు వెళ్లిన సాయి గణేష్ రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్నేహితులు, బంధువుల ఇళ్లలో వెదికినా ఆచూకీ లభించలేదని తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు అదృశ్యం కింద కేసు నమోదు చేసి గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వీధి కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు



గాయపడిన మహర్షి

వేములవాడ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో ఆదివారం వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలో పలువురు చిన్నారులు గాయపడ్డారు. ఆరుబయట ఆడుకుంటున్న చేని మహర్షి, మామిండ్ల రుత్విక్, రాణా అనే చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఇష్టానుసారంగా కరవడంతో గాయపడ్డారు. స్థానికులు వారిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడద నుంచి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

ఐదుగురిపై పిచ్చికుక్క దాడి

చందుర్తి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఆదివారం ఐదుగురుపై పిచ్చికుక్క దాడిచేసింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. బండపల్లికి చెందిన నేదూరి రమేష్, గడ్డం పుష్పవ్వ, గోపి ప్రకాశ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఇద్దరు వలస కూలీలపై పిచ్చికుక్క దాడి చేసింది. గాయపడినవారిని స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఇద్దరిపై దాడి... కేసు నమోదు

కరీంనగర్ క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని బోయవాడలో శనివారం అర్ధరాత్రి ఇద్దరు వ్యక్తులపై దాడికి పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేశామని ఒకటో టౌన పోలీసులు తెలిపారు. బోయవాడకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ అయిన ఎర్రోజు రఘుకుమార్, నిశాని సంపత్‌లు ఇంటి నుంచి కమాన్ వైపు వెళ్తుండగా భారత్ థియేటర్ వద్ద అదే ప్రాంతానికి చెందిన సాత్విక్ అలియాస్ రిచ్చు, అతని సోదరుడు రేణు, వారి తండ్రి రాజేశంలు కలిసి కట్టెలు, రాళ్లతో దాడి చేసి గాయపరిచారని బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

మెట్‌పల్లి టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని ఆదివారం ఉదయం పట్టుకున్నట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా కథలాపూర్ మండలం నుంచి మెట్‌పల్లి పట్టణం మీదుగా నిజామాబాద్ వెళ్తున్న టీఎస్ 16యూఎ 0006 నెంబర్ గల ఇసుక లారీని ఉదయం పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్‌ను విచారించగా కథలాపూర్ నుంచి నిజామాబాద్ తీసుకెళ్లి అక్కడ అధిక ధరకు విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపాడు. డ్రైవర్‌ను, యాజమానిని అదుపు లోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

వృద్ధురాలి ఆత్మహత్య



కొమురమ్మ(ఫైల్)

ఓదెల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంపులకు చెందిన వడ్లూరి కొమురమ్మ (60) అనే వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోత్కపల్లి ఏఎస్‌ఐ కిషన్ తెలిపిన వివరాల ప్రకారం.. కొమురమ్మ 16 సంవత్సరాల నుంచి మతిస్థిమితం లేకపోవడంతో పాటు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. గత నెల 30 వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇంటిలో పురుగుల మందు తాగి తీవ్ర అస్వస్థకు గురైంది. దీంతో కుటుంబ సభ్యులు గమనించి వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలు కొమరమ్మ భర్త రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ కిషన్ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



నరేష్(ఫైల్)

కమాన్‌పూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండారం గ్రామానికి చెందిన నంది నరేష్(24) అనే యువకుడు పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. గ్రామస్థుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నంది నరేష్(24) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి నరేష్ గ్రామ శివారులో పురుగుల మందు తాగినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు. ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబసభ్యులు చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆదివారం సాయంత్రం పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నరేష్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

- మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలి

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ప్రభుత్వం ధాన్యం కొనడం లేదన్నారు. ధాన్యంతో కొనుగోలు కేంద్రాలన్నీ నిండిపోయాయన్నారు. స్థలం లేక రైతులు రోడ్లపై కుప్పలుపోసి పడిగాపులు కాస్తున్నారన్నారు. సన్న వడ్లకు బోనస్‌పైన పరిమితులు పెట్టాలనుకుంటున్నారన్నారు. ఎన్నికలకుముందు ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల సన్నవడ్లతోపాటు, దొడ్డు వడ్లకు బోనస్ ప్రకటించాల్సిందేనన్నారు. వరి కొనుగోలు జాప్యాన్ని నిరసిస్తూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించి సోమవారం తహసీల్దార్లకు వినతిపత్రాలు అందించాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7,572 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికే 4,598 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు పేర్కొందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమకు అందిన సమాచారం మేరకు ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు ప్రారంభించలేదన్నారు. వర్షాలతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ధాన్యం తడిసి పోయాయన్నారు. అకాలవర్షాల వల్ల చేతికొచ్చిన పంట నీళ్లపాలైందన్నారు. కరీం నగర్ పార్లమెంట్ పరిధిలోని చొప్పదండి, సిరిసిల్ల, మానకొండూర్, హుజూరా బాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఎండబెట్టుకోవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతులు విసిగిపోయి మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకుంటునేలా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. తక్షణమే వరి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలని, ఇచ్చిన హామీల మేరకు తాలు తరుగు, తేమతో సంబంధం లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల మెనిఫేస్టోలో పెట్టినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ చెల్లించాలన్నారు. సన్న వడ్లకే బోనస్ చెల్లిస్తామని మెలిక పెట్టడం సమంజసం కాదన్నారు. ఎకరాకు 30 క్వింటాళ్ల మేర సన్న వడ్లు పండినప్పటికీ అందులో కొంత మేర మాత్రమే కొనుగోలు చేయాలని, సన్న వడ్లను నిర్ధారించడానికి అనేక కొలతలు ప్రామాణికంగా చేయాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు పంపించినట్లు సమాచారం ఉందన్నారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని కోరుతూ సోమ వారం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో తహసీ ల్దార్లకు వినతిపత్రాలు అందించాలని కోరారు.

ఆరు గంటల పాటు లైవ్ మ్యూజిక్ షో

- ఐదు రికార్డులు సొంతం చేసుకున్న సల్వాజి సంధ్య



సంధ్యకు ఐదు రికార్డులను అందజేస్తున్న అడిషనల్ కలెక్టర్



పాడుతున్న సంధ్య

కరీంనగర్ కల్చరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లాకు చెందిన గాయని సల్వాజి సంధ్య ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆరు గంటల పాటు లైవ్ మ్యూజిక్ షో చేసి పలు రికార్డులు సొంతం చేసుకుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సినీ నేపథ్య గాయని కేఎస్ చిత్రపాడిన 72 పాటలను సంధ్య పాడింది. ఈ సందర్భంగా ఆమెకు భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్, కల్చరల్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డు, సింగర్స్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులను అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇండియా ప్రతినిధి కేవీ రమణారావు అందజేశారు. ఆమె గానానికి తబలాపై ఆర్ అనిల్, ఎం. ప్రశాంత్, రిథమ్ ప్యాడ్‌పై ఎస్ మహేందర్, కె వినోద్, కీబోర్డుపై సతీశ్, సాయి, సత్యం, డ్రమ్స్‌పై మల్లేశ్ వాయిద్య సహకారం అందిం చినందుకు భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన సల్వాజీ మ్యూజిక్ గ్రూప్, ఈవెంట్స్ ఆర్గనైజేషన్ వ్యవవస్థాపక చైర్మన్ సల్వాజి ప్రవీణ్‌కు భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, జీనియస్ బుక్ వరల్డ్ రికార్డ్‌లో నమోదు చేశారు. కళాకారులు డీఎల్ నామ్‌దేవ్, కృపాదానం, గొల్లపల్లి రవీందర్, మురళి మధుకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పొన్నం రవిచంద్ర, కెఎస్ అనంతాచార్య, గోగుల ప్రసాద్, బాబు గౌరవేని పాల్గొన్నారు.



శిల్పకళా నైపుణ్యం

- శిలలకు ప్రాణం పోస్తున్న శిల్పులు
- 15 ఏళ్లుగా దేవతామూర్తుల రూపకల్పన
- ఇతర జిల్లాలకు సరఫరా

దేవుళ్ల విగ్రహాల తయారీలో హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు పట్టు సాధించారు. ఎటువంటి రాతి విగ్రహాలనైనా అందంగా మలుస్తూ వాటికి ప్రాణం పోస్తున్నారు. దీంతో వీరి ప్రతిభకు తగిన ప్రతిఫలం లభించడం ప్రారంభమైంది. ఇతర జిల్లాలకూ వీరు తయారు చేసిన విగ్రహాలను సరఫరా చేస్తున్నారు.

హుజూరాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రూపం లేని శిలలను తీసుకవచ్చి తమ శిల్ప కళ నైపుణ్యంతో సుందరంగా తీర్చిదిద్ది వాటికి రూపాన్ని ఇచ్చి జనం దైవంగా కొలిచేలా ప్రాణం పోస్తున్నారు. తమ కళా నైపుణ్యతో అందమైన దేవతా విగ్రహాలు తయారు చేస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు హుజూరాబాద్‌కు బతుకుదెరువు కోసం 40ఏళ్ల క్రితం వచ్చారు. మొదట రోళ్లు తయారు చేసి జీవించేవారు. 15 ఏళ్ల క్రితం విగ్రహాలు తీయారు చేయడం ప్రారంభించారు. మరికొందరికి విగ్రహాల తయారీలో శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం 10 మంది వరకు విగ్రహాలు తయారు చేస్తున్నారు. గతంలో గ్రామాల్లో పురాతనమైన కర్రలతో చేసిన విగ్రహాలు ఉండేవి. కాలక్రమంలో అవి దెబ్బతినడంతో వాటి స్థానంలో కొత్త విగ్రహాలను ప్రజలందరూ కలిసి ప్రతిష్ఠించుకుంటున్నారు. ప్రతి గ్రామంలో భూదేవి, నవగ్రహ విగ్రహాలు, పోచమ్మ, శ్రీసీతారామలక్ష్మణుడు, ఆంజనేయస్వామి, శివుడు, నంది, సాయిబాబా విగ్రహాలను ప్రతిష్ఠించుకుంటున్నారు. వీరందరూ హుజూరాబాద్‌కు వచ్చి తమకు అవసరమైన విగ్రహాలను తయారు చేయించుకుంటున్నారు.

● ఆంధ్రప్రదేశ్ నుంచి శిలలు..

చాలా ఏళ్ల క్రితం ఉన్న విగ్రహాల స్థానంలో కొత్త వాటిని ప్రతిష్ఠిస్తున్నారు. ప్రతీ గ్రామంలో ఇదేవిధంగా విగ్రహాలను తీసుకెళ్తుండడంతో హుజూరాబాద్ శిల్పులకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిల్కలూరిపేట మండలం మాటూరు గ్రామం నుంచి శిల్పాలను తయారు చేసే శిలలను వీరు తీసుకువస్తారు. తర్వాత ఆర్డర్ల మేరకు అవసరమైన విధంగా కట్ చేసుకుంటారు. అనంతరం ఆ శిలలపై స్కెచ్‌లు వేసి విగ్రహాలను రూపొందిస్తారు. ఆదరణ బాగుండడంతో నాలుగేళ్లుగా సిబ్బందిని పెట్టుకొని విగ్రహాలు తయారు చేస్తున్నారు. హుజూరాబాద్‌లో పది దుకాణాల వరకు కరీంనగర్, హనుమకొండ రోడ్‌లో ఏర్పాటు చేసుకున్నారు. విగ్రహాల కోసం కొంత మంది ఇతర రాష్ట్రాల నుంచి వస్తుంటారు. విగ్రహాల ధర 10 వేల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఉంటుంది. చుట్టుపక్కల జిల్లాల్లో చాలా గ్రామాల్లో హుజూరాబాద్ శిల్పులు తయారు చేసిన దేవతామూర్తులే కనిపిస్తుంటాయి.



మున్నూరు కాపులు ఐక్యతతో ముందుకు సాగాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

పెద్దపల్లిటౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని, సమాజానికి దిక్సూచిగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా బందంపల్లిలో ఆదివారం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మున్నూరు కాపులు మరింత బలోపేతం చెందాలని ఆకాంక్షించారు. ఇతర కులాలతో కలిసి నడిస్తే బీసీలకు రాజ్యాధికారంలో సరైన వాటా దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కులాల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది ఎన్యూమరేటర్లతో సర్వే చేపడుతున్నామని, 50 ప్రశ్నలతో 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ సర్వే చేస్తారని, సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కులగణన తర్వాత బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు దక్కే చాన్సు ఉందన్నారు. బీసీలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తుందని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఐక్యతతో కలిసి కొట్లాడి మున్నూరు కాపు హక్కులను పరిరక్షించుకుందా మన్నారు. రైతులే దేశానికి వెన్నుముక అని, కేసీఆర్ పాలనలో రైతులకు మేలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా కాపు కులస్థుల గెలుపునకు పార్టీలకతీతంగా పనిచేయాలని సూచించారు. కులగణన జరిగి తీరాల్సిందేనని, అప్పుడే కాపుల లెక్క బలం తేలి రాజ్యాధికారం వైపు అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ రాజకీయంగా కాపులు ఎదగకుండా కొన్నివర్గాల వారు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కాపులకు పిలుపునిచ్చారు. అగ్రవర్ణ దోపిడీ దారులే రాజకీయంగా ఎదుగుతున్నా కాపులను అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాపులు అప్రమత్తంగా ఉండాలని, అగ్రవర్ణ కుట్రలకు బలికావద్దని సూచించారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల ప్రవీణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు అనుమాల మహేష్, యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్, జిల్లా అధ్యక్షుడు తొగరి సురేష్, నాయకులు ఎడ్ల రవి, డాక్టర్ రాజ్‌కుమార్, అనిల్, కిషన్, బాలకృష్ణ, రాజేందర్, తోట కాంతయ్య, పూదరి కిషన్, దాసరి రాజేశం, కాపు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న క్షేత్రంలో కార్తీక సందడి



భక్తులతో సందడిగా మారిన ఆలయ ప్రాంగణం

వేములవాడ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం కార్తీక సందడి నెలకొంది. కార్తీక మాసం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తమ ఇష్ట దైవమైన రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయ ఆవరణలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. కార్తీక మాసం ప్రారంభం కావడం, ఆదివారం కావడంతో భక్తుల సంఖ్య అధిక సంఖ్యలో వచ్చారు. అధికారులు గర్భాలయంలో స్వామివారి అభిషేకం, అన్న పూజ నిలిపివేశారు. నందీశ్వరుని వెలుపలి వద్ద నుంచి దర్శనానికి అనుమతించారు. ఈవో వినోద్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాట్లు చేశారు.

అంజన్న సన్నిధిలో సినీనటుడు

మల్యాల, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): సినీ నటుడు కిరణ్ అబ్బవరం ఆదివారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. మరి కొంత మంది సినీ నటులతో కొండగట్టుకు వచ్చిన కిరణ్ స్వామి వారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈవో రామకృష్ణరావు శేషవస్త్రాలతో సత్కరించారు. అభిమానులు కిరణ్‌తో సెల్ఫీలు తీసుకున్నారు.



ఈవోతో మాట్లాడుతున్న కిరణ్ అబ్బవరం

సామ్రాజ్యవాద పాలకులను అడ్డుకోవాలి

- అదే అమరులకు నిజమైన నివాళి

- సీపీఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి జేవీ చలపతిరావు



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ నేత జేవీ చలపతిరావు

జ్యోతినగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సామ్రాజ్యవాద పాలకులను, కార్పొరేట్ సంస్థలకు దాసోహమైన ప్రభుత్వాలను నిలువరించినప్పుడే అమరులకు నిజమైన నివాళి అర్పించినట్లని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, జాతీయ నేత జేవీ చలపతిరావు అన్నారు. ఆదివారం ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం వద్ద భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చలపతిరావు ప్రసంగిస్తూ దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల స్ఫూర్తిని వర్గపోరాటాలను నిర్మించాల్సిన అవసరముందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటంతో ఉత్తేజితమై దేశంలో రైతాంగ, శ్రీకాకుళ, నక్సల్బరీ, గోదావరి లోయ పోరాటాలు పురుడు పోసుకున్నాయని పేర్కొన్నారు భూస్వామ్య దోపిడీ వ్యవస్థలను అంతమొందించకుండా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం కావని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూనే పాలక వర్గాల దోపిడీ, అణచివేత, అభివృద్ధి నిరోధక విధానాలపై వర్గ పోరాటాలు, సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పదేళ్లుగా విడివిడిగా ఉద్యమాలు చేస్తున్న సీపీఐఎంఎల్, న్యూ డెమోక్రసి పార్టీలు త్వరలో ఏకమౌతాయని, ఐక్యతలో భాగంగానే అమరుల సంస్మరణ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత విముక్తి పోరాటాలలో అసవులు బాసిన అమరులకు నివాళులర్పించారు. అరుణోదయ కళాకారులు సంస్మరణ గీతాలు ఆలపించారు. సభకు న్యూడెమక్రసీ జిల్లా కార్యదర్శి కె రాజన్న అధ్యక్షత వహించగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, అధ్యక్షుడు ఐ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు ఇ నరేష్, రామకృష్ణ, కాంట్రాక్టు కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి చిలుక శంకర్, పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె జ్యోతి, అరుణోదయ నేత బతుకుల రాజన్న, రైతు సంఘం నేత చంద్రయ్య, నాయకులు మల్లేష్, లింగమూర్తి, పీవైఎల్ జిల్లా కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి రీత్యా ఉపాధ్యాయుడిగా కొనసాగుతూ ప్రవృత్తిగా చిత్ర కళను ఎంచుకున్నాడు. చాక్‌పీస్‌లను అందమైన ఆకృతులుగా మలుస్తూ ఔరా అనిపిస్తున్నాడు. సుద్దముక్కలపై అద్భుత కళాకృతులను ఆవిష్కరించి అవార్డులు సొంతం చేసుకుంటున్నాడు. మరోవైపు యూట్యూబ్ చానల్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు శిక్షణ అందిస్తున్నాడు చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కపిల్ల నరేశ్.



సుద్ద ముక్కపై చిత్రాలను చెక్కుతున్న నరేష్

చాక్‌పీస్‌లపై కళాకృతులు

- ప్రభుత్వ ఉపాధ్యాయుడి అద్భుత నైపుణ్యం



రికార్డులతో ఉపాధ్యాయుడు నరేష్

చందుర్తి, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కపిల్ల నరేశ్‌కు చిన్నతనం నుంచి కళలపై ఆసక్తి. ఈ క్రమంలో చాక్‌పీస్‌లపై కళాకృతులు రూపొందించడం ప్రారంభించాడు. అనేక అద్భుతాలు ఆవిష్కరించి రికార్డులు సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నరేష్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. పిల్లలకు పాఠాలు చెబుతూనే చాకీపీస్‌లతో అద్భుత కళారూపాలను ఆవిష్కరిస్తున్నాడు. అర సెంటీమీటర్ వినాయకుడు, సెంటీమీటర్ నంది, విమానం తదితర నమూనాలను సుద్దముక్కలపై తీర్చిదిద్దాడు. ఖాళీ సీసాలు, సిరంజీలతోనూ వివిధ ఆకృతులను తయారు చేశాడు. ఇప్పటివరకు 50 మంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను చాక్ పీస్‌లపై రూపొందించాడు. రివర్స్ రైటింగ్‌లోనూ ప్రావీణ్యం సంపాదించాడు. మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి తనవంతుగా కృషి చేస్తున్నాడు. మ్యాజిక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాడు. తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గంట సమయంలోనే సుద్ద ముక్కపై జాతీయ గీతాన్ని రాశారు. భూతద్దంతో చూస్తేనే ఈ అక్షరాలు కనిపిస్తాయి. ఇగురం టీవీ అనే యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు కోచింగ్ ఇస్తున్నాడు. ఇప్పటికే వందలాది మంది నిరుద్యోగులు యూట్యూబ్ ఛానల్ ద్వారా కోచింగ్ తీసుకొని ఉద్యోగులు సాధించారు. ఈ క్రమంలో నరేష్‌ను అనేక అవార్డులు వరించాయి. బుక్ ఆఫ్ స్టేట్ రికార్డ్స్ తెలంగాణ, బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తదితర అనేక రికార్డులు సొంతమయ్యాయి.



సుద్దముక్కలపై చెక్కిన వివిధ చిత్రాలు

ధర్మపురిలో యమ ద్వితీయ వేడుకలు

ధర్మపురి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో యమ ద్వితీయ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. యమ ధర్మరాజు దేవాలయంలో ఉదయం ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య స్వామి వారలకు రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, మహా సంకల్ప పూర్వకంగా అభిషేకం జరిపారు. అనంతరం హారతి, మంత్ర పుష్ప, తీర్థ, ప్రసాద వితరణలు జరిపారు. అధిక సంఖ్యలో శాశ్వత నిధి సభ్యులు, భక్తులు, గ్రామస్థులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.



స్వామికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

రెండో రోజు ఘనంగా గోదావరి హారతి

ధర్మపురి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో రెండో రోజు గోదావరి హారతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకుని ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేదబ్రాహ్మణుల మం త్రోచ్ఛరణల మధ్య సాయంత్రం గోదావరి వరకు శోభాయాత్ర నిర్వహించారు. నది వద్ద ప్రత్యేక పూజలు చేసి గోదావరి నదికి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, వేదపారా యణదారు పాలెపు ప్రవీణ్‌శర్మ, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి పాల్గొన్నారు.



గోదావరి నది వద్ద పూజలు చేస్తున్న అర్చకులు

న్యూస్ బాక్స్

షెడ్లను ధాన్యం నిల్వలకు కేటాయించవద్దు

సిరిసిల్ల రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లలో మరమగ్గాల కార్మికులను యజమానులుగా చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం నిర్మించిన వర్కర్ టు ఓనర్ షెడ్లను సెస్, ధాన్యం నిల్వల కోసం కేటాయించవద్దని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృతలాల్ శుక్లా కార్మిక భవనంలో ఆదివారం పవర్‌లూం అనుబంధ రంగాల నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సోమవారం పట్టణంలోని చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట కార్మికులతో ధర్నా చేయనున్నట్లు తెలిపారు. నాయకులు సిరిమల్ల సత్యం, ఓగ్గు గణేష్, గుండు రమేష్, ఉడుత రవి, దోమల రమేష్, చింతకింది సుదర్శన్, సత్యం, శ్రీకాంత్, పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక రోడ్డు కోసం నిరాహార దీక్ష

వీర్నపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలో వంతెన నిర్మాణ పనులు జాప్యం కావడంతో తాత్కాలిక రోడ్డు నిర్మించాలంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు ఆదివారం ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి దారి లేక పోవడంతో ధాన్యం కొనుగోలు చేసేందుకు లారీలు రావడం లేదని రైతులు మండి పడ్డారు. ప్రభుత్వం వెంటనే తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో రైతులు రవి, పెద్ద రాజం, శంకర్, రాములు, బాబు, తదితరులు పాల్గొన్నారు. రైతుల దీక్షకు మద్దతుగా బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్పవరపు బాస్కర్, తిరుపతిరెడ్డి సంఘీభావం తెలిపారు.

కాస్మోటిక్స్ చార్జీల పెంపుపై హర్షం

తంగళ్లపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): డైట్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచడంపై తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని గిరిజన పాఠశాల, కళాశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చార్జీలు పెంచడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో సైతం చార్జీలు పెంపుపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్‌లు శకుంతల, రెహనా ఇఫ్పాత్ పాల్గొన్నారు.

వామ్మో.. వానర సైన్యం

- గ్రామాల్లో కోతుల స్వైర విహారం
- ఇళ్లు, పంటలపై దాడులు
- పెద్దూర్ గ్రామస్థుల ఆందోళన
- పట్టించుకోని పాలకులు, అధికారలు



సిరిసిల్ల పెద్దూర్‌లో కోతుల గుంపు

సిరిసిల్ల రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వవార్డు పెద్దూర్‌తో పాటు శివారులో ఉన్న ప్రాంతాల్లో వానరాలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇళ్లతోపాటు పొలాలపై గుంపులుగా దాడి చేస్తున్నాయి. మనుషులపైనా దాడులు చేసి గాయపరుస్తుండడంతో గ్రామస్థులు భయంతో వణికిపోతున్నారు. కోతుల బెడదను నివారించాలని కలెక్టర్‌తోపాటు అటవీశాఖ, మున్సిపల్ ఆరోపిస్తున్నారు. రెండేళ్ల నుంచి కోతులు శివారులోని గుట్టలనుంచి గ్రామంలోకి వస్తున్నాయి. ఇళ్లతోపాటు పంటలను నాశనం చేస్తున్నాయని, గ్రామంలో ఏ ఇల్లు తలుపులు తెరిచి ఉంటే అందులోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేస్తున్నాయి. అడ్డుకోబోయిన వారిపై దాడులు చేస్తూ గాయాలకు గురిచేస్తున్నాయి. ఇంటి పైకప్పులను తొలగించి చిందరవందర చేయడంతోపాలు ఇళ్లలలోకి వచ్చిన కోతులను అడ్డుకోబోయిన గ్రామానికి చెందిన చాలమందిపై దాడులు చేయడంతో వాటినుంచి తప్పించుకునేందుకు పరుగెత్తి పలువురు గాయాలకు అయ్యారని గ్రామస్థులు తెలిపారు.

పంటలు ధ్వంసం

వానరదండు గ్రామంలోని ఇళ్లతోపాటు శివారులోని పంటపొలాలపై దాడులు చేస్తున్నాయి. సాగు చేసిన పంటలు పూర్తిగా ధ్వంసం అవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెద్దూర్‌శివారులో రైతులు అధికంగా కూరగాయల పంటలను సాగుచేస్తుండడంతో వాటిని కోతులనుంచి కాపాడుకునేందుకు పొలాల దగ్గర కట్టెలు పట్టుకొని కాపుకాస్తున్నాం. కోతులకు ఎదురుతిరిగితే దాడులకు పాల్పడుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు



ధ్వంసమైన ఇల్లు

కోతులతో ఇబ్బందిపడుతున్నాం

- బెజ్జారపు చందుగౌడ్, పెద్దూర్



పెద్దూర్‌లో కోతులు గుంపులు గుంపులుగా ఇళ్లపై దాడులు చేస్తున్నాయి. మా ఇంటిపైకప్పును తొలగిస్తున్నాయి. ఇంట్లోకి దూరి సామగ్రిని ధ్వంసం చేశాయి, విద్యార్థులు పాఠశాలకు పోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. అడ్డుకున్న మహిళలపై దాడులు చేస్తున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

పంటలు నాశనం

- మంగ కిరణ్‌కుమార్, పెద్దూర్



పెద్దూర్ శివారులో పంటలతోపాటు ఎక్కువ శాతం కూరగాయలను సాగు చేస్తుండడంతో వాటిపై కోతుల గుంపులు దాడులు చేసి సాగు చేసిన పంటనలు నాశనం చేస్తుండడంతో రైతులు ఇబ్బందులు పడుతూ సాగు చేసి కోతకు వచ్చిన కూరగాయలను రక్షించుకునేందుకు ఇబ్బందులు పడుతన్నారు. జిల్లా అధికారులు స్పందించి కోతుల నుంచి పంటలను రక్షించాలి.

మూల మలుపులు లేకుండా నిర్మించాలి

సిరిసిల్ల రూరల్, నవంబరు 3 : సిరిసిల్ల నుంచి సిద్దిపేట వరకు నిర్మించే ఫోర్‌లైన్ నేషనల్ రోడ్డులో అధికంగా మూలమలుపులు, అలైన్‌మెంట్‌తో డిజన్ చేశారని, దానిని పరిశీలించి మార్పులు చేయాలంటూ భూముల యజమానులు కోరారు. కరీంనగర్‌లో ఆదివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను ఆయన నివాసంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిశారు. ఫోర్‌లైన్ నేషనల్ రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్పులు చేయాలంటూ వినతి పత్రాన్ని అందించి సమస్యలను విన్నవించారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులు తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు పద్మనగర్, బద్దెనపల్లి గ్రామాల్లోని పట్టాభూములను కొనుగోలు చేశామని వివరించారు. నేషనల్ హైవేలో భాగంగా నిర్మించనున్న ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణంలో తంగళ్లపల్లి, పద్మనగర్, బద్దెనపల్లి గ్రామాల్లో నేరుగా నిర్మించకుండా మూలమలుపులతో అలైన్‌మెంట్ డిజన్ చేశారని తెలిపారు. ఈ అలైన్ మెంట్ చూస్తే పరోక్షంగా ఇతరులకు లబ్ధిచేయాలనే ఉద్దేశంతోనే తయారు చేసినట్లు నిర్ధారణ అవుతోంది కార్యక్రమంలో సిరిసిల్లకు చెందిన భూముల యజమానులు సామల బాలమల్లేశం, అలువాల ఉదయ్‌భాస్కర్, సాగర్, కృష్ణ, చందు పాల్గొన్నారు.



వినతి పత్రాన్ని అందిస్తున్న భూముల యాజమానులు



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వేణు

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

సిరిసిల్ల టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతులు శ్రమించి పండించిన పంట దళారుల పాలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం కార్మిక భవనంలో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో సుమారు 200 ఐకేపీ సొసైటీలను ప్రభుత్వం, అధికారులు ఆర్భాటంగా ప్రారంభించారని, ఇప్పటి వరకు ఒక్క వడ్ల గింజను కొనకపోవడం దుర్మార్గమని అన్నారు. జిల్లాలో రైతులు 70 శాతం వరి కోతలు కోశారని, ధాన్యాన్ని ఆరబోయడానికి స్థలం లేని పరిస్థితులలో రోడ్డుపై ఆరబోస్తున్నారని అన్నారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ఎపుడు వర్షం పడుతుందో అని రైతులు ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం మాత్రం కుంటిసాకులు వెతుకుతూ కాలయాపన చేస్తుందన్నారు. కొనుగోళ్లు మాత్రం చేయడం లేదని స్పష్టం చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర కన్న తక్కువగా దళారులకు రూ.1718కే అమ్ముకుంటున్నారని, నష్ట పోతున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొనే తెలంగాణ ప్రభుత్వం పనులు లోప భూయి ష్టంగా ఉన్నాయని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైన రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని లేని, పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలను చేపడతామన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, రైతు సంఘం జిల్లా నాయకుడు సోమ నాగరాజు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గం





సంపత్‌కుమార్, లక్ష్మీనారాయణ

సిరిసిల్ల రూరల్, నవంబరు 3 (అంధ్రజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా జనవిజ్ఞాన వేదిక నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి మర్వాడి గంగారాజు ప్రకటించారు. సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ కుసుమ రామయ్యా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులుగా రంగినేని మోహన్‌రావు, పాముల దేవయ్య, గుర్రం అంజనేయులు, సంపతిరమేష్, జిల్లా అధ్యక్షుడిగా సిరివేని సంపత్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పారం లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులుగా ద్యావనపల్లి శ్రీహరి, విక్కుర్తి లక్ష్మీనారాయణ, గంప లక్ష్మీనారాయణ, పంగ సుమలత, బుర్క గోపాల్, తౌవుటు మధుసూదన్, జిల్లా కార్యదర్శులుగా కమటం మల్లయ్యా నాగిళ్ల రమేష్, కొర్వి సునీత, నర్మెట కళ్యాణి, గోర్రే రాజలింగం, సంటి సదానందంలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక మాజీ అధ్యక్షుడు సి.రామరాజు, కుంట విశ్వనాథ్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

కులగణను విజయవంతం చేయాలి

గొల్లపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న బీసీ కులగణనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్ కోరారు. ఆదివారం ఆయన బీసీ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో 60 శాతం బీసీ జనాభా ఉన్నప్పటికి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పూర్తిగా ఎనకబడి ఉన్నామన్నారు. అందుకు బీసీల్లో చైతన్యం రాకపోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా 5 శాతం ఉన్న జనాభా వాళ్లు బహుజనులను పాలిస్తూ అన్ని రంగాల్లో వారిని అణచివేతకు గురి చేస్తున్నారని, ఇప్పటి కైన బీసీలు మేల్కొని చైతన్యవంతులు కావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీ సీలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ తమ సత్తా ఎంటో తెలియజెపుతూ రాజకీయంగా చైతన్యవంతులను చేయాలని కోరారు. సమావేశంలో సంఘం మండల శాఖ అధ్యక్షుడు బొంగుడపు తిరుపతి, జిల్లా కార్యదర్శి కాళ్ల రాజయ్య, నాయకులు కందుకూరి తిరుపతి, సాన స్వామి పాల్గొన్నారు.

నేడు కోటిలింగాలలో గోదావరి హారతి

వెల్గటూర్, నవంబరు ఆంధ్రజ్యోతి 3 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని ప్రఖ్యాత శైవ క్షేత్రం కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని గోదావరి వద్ద నేడు హారతి కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు. కోటేశ్వర స్వామి కొలువు దీరిన కోటిలింగాలలో కార్తీక మాసంలో గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రజలు డిమాండ్ చేసినప్పటికీ లాభం లేకపోయింది.

మంత్రులను అడ్డుకుంటాం

సిరిసిల్ల టౌన్, నవంబరు 3 (అంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే మంత్రులను అడ్డుకుంటామని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వృద్ధులకు రూ. 4 వేలు పింఛన్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500 పింఛన్, కల్యాణ లక్ష్మి తులం బంగారం, విద్యా భరోసా, విద్యార్థులకు ఉచితంగా స్కూటీలు వంటి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రతిపక్షం నాయకులపై అక్రమ కేసులు బనాయించడం హేయమైన చర్యన్నారు. కేసీఆర్ చరిత్రను చెరిపేస్తే చెరిగిపోయే చరిత్ర కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలపై ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు మట్టే శ్రీనివాస్, కోడం వెంకటేష్, అనిల్‌గౌడ్, సాయి, దేవరాజు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవాలి

సిరిసిల్ల టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం కార్మిక భవనంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌కు నెలకు రూ. 10వేలు వేతనాలు పెంచుతామని, నిత్యావసర సరుకులు కూడా ప్రభుత్వమే సప్లయ్ చేస్తుందని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంట గ్యాస్, నూనె, పప్పులు నిత్యావసర వస్తువుల ధరలను పెంచి కార్మికులపై భారాన్ని మోపాయని ఆరోపించారు. లక్షల రూపాయాలు అప్పులు చేసి కార్మికులు విద్యార్థులకు భోజనం పెడుతున్నారు తప్పా ప్రభుత్వాలు మాత్రం నెలనెల బిల్లులను మాత్రం చెల్లించడం లేదన్నారు. ప్రతినెల కార్మికులకు ఐదో తేదీ లోపు బిల్లులు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐపీఎస్ సౌకర్యం కల్పించాలని కోరారు. సుప్రీం కోర్టు చెప్పినట్లు సమాన పనికి సమాన వేతనం చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాన్న భోజన కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సెంట్రల్ లైసెన్స్ కిచన్ విధానాన్ని విరమించుకోవాలని, హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థకు కట్టబెట్టే ఆలోచన మానకోవాలని అన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలు పెంచక ఐదు సంవత్సరాలు అవుతోందని, నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం పెరగాయని అన్నారు. ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను నెరవేర్చని పక్షంలో జనవరి నుంచి యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు సమ్మెకు వెళ్తారన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు వేరేటి లక్ష్మీరాజవ్వ, జుబేదా, విజయ, బాలారాజు, లక్ష్మన్, సత్తయ్య, నరసవ్వ, సత్తక్క, లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మన్

సమీపిస్తున్న గడువు

5వ పేజీ తరువాయి

ఓటరుగా నమోదు చేసుకున్నారు. 10,584 మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదవగా, ఓటింగ్‌లో 6054 మంది పాల్గొన్నారు. ఇందులో పురుషులు 4411 మంది, మహి ళలు 1645 మంది ఓటు వేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదులో 783 మంది నమోదవగా 682 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 525 మంది, మహిళలు 157 మంది ఓటు వేశారు. ఆ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటింగ్ శాతం 52.22 శాతం, ఉపాధ్యాయులు 87.10 శాతంగా నిలిచారు.

మండలి పోరుపై ఆసక్తి

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ మండలి ఎన్నికల సందడి రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆసక్తి నింపింది. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా బరిలో నిలిచే అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ప్రచారం మొదలు పెట్టారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థులు స్వచ్ఛంద సంస్థలు, అడ్వకేట్లు, డాక్టర్లు, పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న వారిని కలుస్తున్నారు. రిటైర్డ్ ఉద్యోగులను ఆకట్టుకునే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. బరిలో నిలిచే అభ్యర్థులే స్వయంగా గ్రాడ్యుయేట్ల ఓటరు నమోదు చేపడుతున్నారు. దీంతో సిరిసిల్ల, వేములవాడ రెండు సెగ్మెంట్లలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి కనిపిస్తోంది.

ప్రధాన పార్టీల దృష్టి

సిరిసిల్ల, వేములవాడ రెండు సెగ్మెంట్లలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ టికెట్లు ఆశిస్తున్నవారు మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం మొదలు పెట్టారు. ప్రధాన పార్టీలు కూడా ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతిష్టాత్మకం గానే తీసుకొని పట్టు నిలుపుకునే దిశగా ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలో ఉండడం, సిరిసిల్ల సెగ్మెంట్ నుంచి ప్రాతినిధ్యం మాజీ మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిం చడం, వేములవాడ నుంచి కాంగ్రెస్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉండడంతో ఈ సారి ఎమ్మెల్సీ అభ్యర్థుల కంటే ఎవరికి వారు పట్టు నిలుపు కునే దిశగా ప్రయత్నాలు చేయనున్నారు. మరోవైపు ఎంపీగా బీజేపీకి చెందిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉండడంతో ఎమ్మెల్సీ ఎన్నికలు పోటాపోటీగానే ఉంటాయని భావిస్తున్నారు.

కరీంనగర్ డెయిరీ సేవలు అభినందనీయం



ఎమ్మెల్యేను అభినందిస్తున్న కరీంనగర్ డెయిరీ చైర్మన్

బోయినపల్లి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పాడి పరిశ్రమలో రైతులను ప్రోత్సహిస్తున్న కరీంనగర్ డెయిరీ సేవలు అభినందనీయమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బోయినపల్లి మండలం స్తంభంపల్లిలో కరీంనగర్ డెయిరీ నిర్మించిన నూతన భవనాన్ని డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతోపాటు పాడి పరిశ్రమ వైపు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం తరఫున పాడి పరిశ్రమ రైతులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ పాడి రైతుల కుటుంబాలకు డెయిరీ తరఫున వివిధ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, డెయిరీ డైరెక్టర్ సంతు ప్రకాష్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్, నాయకులు సంబ లక్ష్మీరాజం పాల్గొన్నారు.

రైతులను విస్మరించే ప్రభుత్వం

చందుర్తి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో అధికారంలో ఉన్నది రైతు ప్రభుత్వం కాదని, రైతులను విస్మరించే ప్రభుత్వమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ చందుర్తిలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందన్నారు. మద్దతు ధర ఇచ్చి కనీసం ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. రైతుల కష్టాలను గాలికి వదిలేసిందన్నారు. రైతుబంధు ఇవ్వకుండా, ధాన్యం కొనుగోలు చేయక మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు భరోసా ఇచ్చి వెంటనే కొనుగోలు చేయాలని లేకపోతే తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఘనంగా చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి

సిరిసిల్ల టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణం శాంతినగర్ ఏఐఎఫ్‌టీయూ(న్యూ) కార్యాలయంలో సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి నిర్వంహించారు. చంద్ర పుల్లారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిషోర్, భామండ్ల రవీందర్, సోమిశెట్టి దశరథం, తెలంగాణ రైతు కూలీ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు అంజనేయులు, ముత్తంగి వసంత, ఎర్రజెండా పవర్‌లూం కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల హక్కులను కాపాడతాం

జగిత్యాల, నవంబరు 3 (అంధ్రజ్యోతి): పదేళ్ల ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తల హక్కుల లాక్కెళ్లడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఎల్‌వీ ఫంక్షన్ హాలులో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే అంశంపై జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్సీ మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మస్థయిర్యం నిలిపేవిదంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలన్నారు. పదేళ్ల పోరాటం తరువాత ప్రభుత్వం ఏర్పడడంతో పదవులు పొందడం కాంగ్రెస్ కార్యకర్తలు హక్కుగా బావిస్తున్నారన్నారు. ఆది నుంచి పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉండాల్సిన అవసరముందన్నారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం సడలిపోకుండా పార్టీ, ప్రభుత్వ పెద్దలు పనిచేయాలని కోరారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాల అభ్యున్నతికి, హక్కుల కల్పనకు కుల గణన చేపడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రప్రథమంగా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల్లో ఉమ్మడి రాష్ట్రంలో 33 శాతం రిజర్వేషన్లు ఉంటే తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం 23 శాతానికి కుదించిందని వివరించారు. 2014లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా వివరాలు సేకరించినా ప్రజా అభ్యున్నతికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు నిర్ణయం అభినంద నీయమన్నారు.

కష్ట సుఖాల్లో తోడుగా ఉంటాం

ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కష్ట సుఖాల్లో తోడుగా ఉంటామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అర్హులైన పేద వారందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయ న్నా రు. కాంగ్రెస్ పార్టీ పేద వారికి, అట్టడుగు వర్గాల వారికి అండగా ఉంటుందన్న సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లే విధంగా కార్యకర్తలు కష్టపడాలని కోరారు. రాష్ట్రం లో వసతి గృహ విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచడాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, టీపీసీసీ నాయకులు బండ శం కర్, అల్లూరి మహేందర్‌రెడ్డి, గాజెంగి నందయ్య, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.